# మరణం !

మన్మధరావుకి డబ్బుంది! కారుంది! బిజినెస్‌లున్నయ్! ఆరు కంపెనీలకు ఎం.డి.! ఖరీదైన బంగళా వుంది. మినిస్టర్స్‌తో సన్నిహిత పరిచయాలున్నయ్! సోషల్ స్టేటస్ వుంది! వీటన్నిటినీ మించి భువనైక సుందరి లాంటి అర్ధాంగీ వుంది!!

అన్నీ వున్నావాడు కాబట్టి మన్మధరావ్ లక్కీఫెలో! మనిషి నవమన్మధుడు! తళతళా మెరిసిపోతుంటాడు. వంటిన 'స్ప్రే' చేసుకున్న ఇంపోర్టెడ్ సెంట్స్‌తో ఘుమ ఘుమలాడి పోతుంటాడు.

మనిషి సరసుడు భార్యని ప్రేమించటమే తెలుసు పరాయి స్త్రీని కన్నెత్తైనా చూడడు. అతడిని బుట్టలో వేసుకోవాలని 'లైన్లో' పెట్టాలని ఎందరెందరో సుందరాంగులు ట్రైచేసి ఫెయిలైనారు, ఖంగుతిన్నారు.

భార్యకి తప్ప ఇంకెవరికీ లొంగే ఘటం కాదు! పరాయి స్త్రీని తన దరిదాపులక్కూడా రానీయడు. అలనాటి శ్రీరామచంద్రుడే ఈనాటి మన్మధరావ్! ఏకపత్నీవ్రతుడు!!

తానెక్కడికి వెళ్లినా శ్రీమతి లాలస వెంట వుండాల్సిందే! ఆమె పక్కన లేకుండా కారెకాదు విమనమూ ఎక్కడు!

ఆ భార్యాభర్తల మధ్య బంధం విడదీయలేనిది! బారన్ ఫర్ ఈచ్ అదర్! అఫీషియల్ ఫంక్షన్స్‌లో

సైతం లాలస వెంట వుండి తీరాల్సిందే.

వీరి జంటను చూచి చాలామంది అసూయపడతారు. కళ్లల్లో నిప్పులు పోసుకుంటారు. వీరికేసి కళ్లు పెద్దవిచేసి విచిత్రంగ చూస్తారు. 'ఏ జన్మలోనో పెట్టిపుట్టాడు అదృష్టవంతుడు' మనసులో అనుకోకుండా వుండలేరు.

మేడ్ ఫర్ ఈచదర్ కాంటెస్ట్‌లో అనేకసార్లు ఫస్ట్‌ప్రైజ్ లాగించిన జంట వాళ్లది! బెస్ట్ కపుల్ అవార్డ్స్ కూడా చాలాసార్లు కైవశం చేసుకున్న ఘనత వారిది!

పెళ్ళై నాలుగేళ్లయినా పొరపాటున కూడా భార్యను పుట్టింటికి పంపలేదు. అమ్మగారింటికి వెళితే వెంటనే తిరిగి భర్తను చేరెకోవటానికి మనసొప్పదు ఆడవారికి అనుకునే థియరీ మన్మధరావ్‌ది! పైగా తాను వంటరి తనాన్ని భరించలేడు. అనుక్షణం

లాలస తోడుగ వెంటవుండాల్సిందే.

అప్పుడే పిల్లలు వద్దనుకున్నారు. పెళ్లి అయిన తర్వాత కనీసం పదేళ్ల పాటైనా జీవిత మకరందాన్ని ఆశ్వాదించాలనేది మన్మథరావ్ ఆలోచన!

మగవారిలో 'రేర్' పర్సనాలిటీ మన్మథరావ్‌ది. మనిషి ఆరడుగుల ఎత్తు... కొనదేరిన ముక్కు... కర్లీహెయిర్... కోలముఖం... మనిషిలో సీరియస్‌నెస్ అవుపించదు. చిద్విలాసంగ నవ్వుతూ వుండే స్వభావం!

సరస శృంగార కేళీ సలాపాలతో కాలం గడపటానికి ఆజంటకు ఇరవైనాలుగ్గంటలూ చాలవన్నట్టు ఫీలవుతారు. రోజుకు నలభైఎనిమిది గంటలు వుంటే ఎంతబావుంది? అన్పిస్తూంటుంది. ఆఫ్టాల్ పన్నెండు నెలలేనా? ఏడాదికి ఓ వంద నెలలైనా ఎందుకు లేవూ అని ప్రశ్నించుకుంటూంటారు.

వయస్సు మించిపోతుందనే బెంగగాని పిల్లల్లేరనే దిగులు గానీ లేదు.

ఎర్లీ ఏజ్‌లో సంతానం పుట్టుకొస్తే లాలన అందచందాలు కోల్పోవటమేకాకుండా... తనపై ప్రేమ తగ్గించుకుని పిల్లల సేవలో లీనమైపోవటం మన్మథరావ్‌కి అస్సలు ఇష్టంలేదు.

లాలస నిజంగ అమాయకురాలే! ఈ రోజుల్లో పుట్టిపెరిగి చదువుకున్నదే అయినా భర్త మాటలకు ఎంతో విలువ ఇస్తుంది ఏం చెప్పినా నమ్మేస్తుంది. భర్తకు ఇష్టమైన విధంగా నడుచుకోవటంలో ఎంతో సంతృప్తి వుంటుందనే భావన ఆమెది.

లాలస అపురూప సౌందర్యరాసి! ఆమె అందంముందు రంభ ఊర్వశి మేనక తిలోత్తమల వంటి దేవకన్యలు సైతం దిగదుడుపే!.

లాలస సౌందర్యాన్ని వర్ణించటానికెవ్వరికీ మాటు చాలవ్! కోటిరూపాయల క్యాష్ కట్నంగానూ... యాభై కేజీల గోల్డ్ ఆర్నమెంట్సు ఎట్సెట్రాలిచ్చి లాలస వివాహం అంగరంగ వైభోగంగా జరిపేరు పేఎంట్స్. ఒక్కగానొక్క కూతురు లాలస! నడిస్తే పాదాలు ఎక్కడ కందిపోతాయోనే భావించే వాళ్లు. కాన్వెంట్‌కి కార్లోనే వెళ్లేది. తాను కోరింది తెచ్చి ఇచ్చే పేరెంట్స్ వున్నందుకు ఎంతగానో మురిసిపోతుంది లాలస!.

లాలస కంప్యూటర్స్‌లో పి.జి. చేసింది. ఫాదర్ తనను ఫారిన్ పంపుతానంటే అక్కడి మనుషులు... వారి నాగరికత... అలవాట్లు... వారి కట్టుబాట్లు నచ్చక 'నో' అనేసింది.

మోడరన్ డ్రెస్‌ల పట్ల ఆమెకు అయిష్టత! సింపుల్‌గ వుండాలనేది లాలస

అభిమతం! కాలేజీకి వెళ్లే రోజుల్లో సైతం లంగా ఓణి జాకెట్‌తో వెళ్లటానికి ఇష్టపడేది. ఎట్లీస్ట్ చుడీదార్ డ్రెస్ వేసుకోవటాక్కూడా మనస్కరించేదికాదు.

బారన్ బ్యూటీ లాలస!

చదువుకునే రోజుల్లో సల్మాన్ ఖాన్లాంటి హీరోలు వెంటబడి వెకిలి వేషాలేస్తే కాలి చెప్పుతో బుద్ధి చెప్పటానికి వెనుకాడేది కాదు. బోయ్స్‌తో కలిసి తిరగాలన్నా... కనీసం మాట్లాడాలన్నా మనస్కరించేది కాదు.

ఎవ్వరికీ అందని అందాల భామ లాలస మన్మధరావ్ సొంతమైంది. ఇద్దరూ ఇష్టపడ్డారు! మన్మధరావ్ పిచ్చపిచ్చగా నచ్చాడు. అతడిని తప్ప వేరొకరిని మేరేజ్ చేసుకోనంటూ మనసులో మాట మమ్మీతో చెప్పేసింది.

పెళ్లిపీటల మీద పసుపు బట్టల్లో వున్న ఇద్దరూ ఒకరిముఖాలు మరొకరు చూచుకుంటూ 'నువు లక్కీ అంటే నువ్వు లక్కీ' అంటూ పొగుడుకున్నారు నయనారవిందాలతో.

మన్మధరావ్ పర్సనాలిటీ నచ్చింది. అతని మాటతీరు నచ్చింది. అన్నింటికన్నా అతని బిహేవియర్ స్టేటస్ నచ్చింది.

నెత్తిన జీలకర్ర బెల్లం పెట్టించుకుని... మెడలో తాళి కట్టించుకుని... కొగుముడి వేయించుకుని... చిటికెనవేలు పట్టుకుని అగ్నిచుట్టూ ప్రదక్షణాలు చేసే సమయాని లాలస మనసు పులకించింది. ఆనందాబ్ధిలో ఓలాలాడినట్టన్పించింది. మాటలకందని 'త్రిల్' ఫీలైంది. ఇదే కాబోలు జీవితాంతం మరువలేని మధుర క్షణాలని తలపోసింది.

మన్మధరావ్ మాత్రం తనకేసి కొరుక్కుతినేలా చూస్తూనే వుండి పోయిన క్షణాలు తన మనోఫలకంలో మెరుత్తానే వున్నయ్ !

భార్యాభర్తల అనుబంధానికి వివాహం ఒక ప్రతీక అన్పించింది లాలసకు!. గొప్పవాడైన భర్తను కొంగుముడి వేసుకున్నందుకు విజయ దరహాసం లాలస పెదాలపై నాట్యం చేసిందాక్షణాల్లో. ఊహకు అందని అనుభూతులు లాలసను దూరతీరాలకు లాక్కెళ్లినయ్.

X X X

పెళ్లి చేసుకుని అత్తవారింట అడుగుపెట్టిన క్షణం నుండి భర్తను వదిలి వంటరిగా వండటానికి లాలస ఇష్టపడేది కాదు. పాదాల పారాణి తడి ఆరకముందే తమ జంటను వదిలేసి అమెరికా తిరిగి వెళ్లిపోయారు అంకుల్ ఆంటీ!

అమెరికాలో వాళ్లకి బోలెడు వ్యాపారాలున్నయ్. తమ వివాహానికి ఓ పదిరోజుల పాటు ఇండియాకొచ్చి వెళ్లటమే గగనమైంది.

'బీ హేపీ న్యూ వెడెడ్ కపుల్'... అంటూ తమను దీవించి ఫ్లైటెక్కారు.

ఆ క్షణం నుండీ బంగళాలో సర్వెంట్స్ కుక్క తప్పించి వేరెవరూ లేరు. భర్త ఆఫీసుకంటూ వెళ్లిపోయినా ప్రతి పది నిముషాలకూ మొబైల్లో తనను కాంటాక్ట్ చేస్తూ ముద్దులు కురిపిస్తూ మాట్లాడుతూండబట్టి ఓంటరినమంటే ఏమిటో తెలీకుండా గడుస్తోంది.

ఇంట్లో వున్నంతసూపూ నోట్లో వేలేసుకుని కొంగుపుచ్చుకుని తల్లివెంట తిరిగే పసివాడిలా మన్మధరావు తనను విడిచి వుండడు. తనంటే భర్తకు అంత ఇష్టం! తనూ భర్తను అనుకొండలా చుట్టేసుకునే వుంటుంది.

మన్మధరావ్ గారంపోతూనో... ముద్దు చేస్తూనో... గిల్లుతు... గిచ్చుతూ... చక్కిలిగింతలు పెడుతూ... ఇంకా బోలెడు చిలిపిచేష్టలతో క్షణం వృధాపోకుండా లాలసను కవ్విస్తు నవ్విస్తూ వుండటమంటే ఎంతో సరదా!

'నన్ను వదిలి నీవు పోలేవులే... ఇది నిజములే...' సినీమా పాట 'హమ్' చేస్తూ బుగ్గగిల్లుతూ.... కిస్సులిస్తూ లాలసను నానాయాగా చేయటంతో అంతులేని హేపీనెస్ ఫీలవుతూంటాడు.

బాత్‌రూమ్‌లో స్నానం చేసే సమయంలో సైతం వీపు రుద్దాలనే వంకతో తనను కేకేసి లోపలకు లాక్కుని చేసే చిలిపి పన్లకి తెగమురుస్తూంటుంది లాలస!

'లైఫ్‌లో అత్యంత ప్రముఖమైంది సరసమే లాలసా?... సరసం లేని సంసారం ఉప్పులేని సాంబార్‌లాగ చప్పగా నిస్సారంగ వుంటుంది మనసును 'స్టిమ్యులేట్' చేసి సంతోషాన్ని హాయినీ కలిగించేది సరసం! సరసం లేని బంధం వఠి వేస్ట్! అండ్రస్టాండ్?-'

'అర్ధమైంది డియర్ ! నరన నల్లాపాలలో మాత్రం వినుగుండదు. అసహ్యన్పించదు, వెగలన్పించదు! అదీకాక ఆలుమగల మధ్య మూడో మనిషి వుండటం ఐడోన్ట్‌లైక్ ! నా అదృష్టమో ఏమో మా వాళ్లకి నేనొక్కడినే సంతానం ! - అదికేకాక డాడీమమ్మీలు అమెరికాలో అక్కడి బిజినెస్ చూచుకుంటూ దూరంగ వుండమనకు కలిసొచ్చిన మరో లక్! అన్ని విషయాల్లోనూ నేను లక్కీఫెలోనే!-

'నేను లక్కీ కాదా?' చిరుకోపం ప్రదర్శిస్తూ బుంగమూతిపెట్టింది లాలస.

'నువ్వూను! ఈ విషయంలో మనిద్దరం లక్కీనే!!' అంటూ లాలసను

చుట్టేసుకున్నాడు.

'మీకు వళ్లంతా చతరే!. బొత్తిగా సిగ్గులేకుండా పోతోంది. మనమేరేజ్ అయి నాలుగేళ్లు దాటింది. అయినా ఇంకా చిన్నపిల్ల చేష్టలే...' బాత్‌రూమ్‌లోంచి తుర్రుమంది లాలస.

తనూ స్టీమ్‌బాత్ చేసి బెడ్‌రూమ్‌లోకొచ్చి చీర మార్చుకుని ఫ్రెషైంది.

మెళ్లో తాళిపడి నాలుగేళ్లు నిండినీ... నిన్న మొన్న మేరేజైననట్టన్పిస్తోంది. జీవితం మధురంగ ఆనందంగ... తృప్తిగ నడుస్తోంది. తనకేలోటూ లేదు. మన్మధరావ్ వంటి భర్త దొరకటం తన పూర్వజన్మ సుకృతమే అన్పిస్తుంది.

ఇన్నేళ్లలో ఇద్దరి మధ్యా వ్యామోహం ఈషణ్మాత్రమైనా తగ్గలేదు సరికదా నూతన వధూవరుల్లాగే ఒక్కటై కల్సిపోతూంటారు.

ఇదిచాలు! జీవితమంతా ఇదే విధంగా సాగిపోవాలని దేవుళ్లకు మొక్కుతుంటుంది. కాలం కర్పూరంలా కరుగుతూన్నా కించిత్తైనా ఫీలవటం లేదు లాలస. ఏ విధమైన అసంతృప్తికీ తావులేకుండా జీవితం సజావుగా నడుస్తున్నందకు మురుస్తోంది.

X X X

హాలిడే వస్తే చాలు చంకదిగని చంటిపిల్లాడిలా మన్మధరావ్ చేసే మారా అంతా ఇంతా కాదు. ఆరోజంతా ఒదడే సందడి!

'సారూ!... మరీ అంత రెచ్చిపోకండి... నేనూ మనిషినే!. కాస్తంత విరామం అవసరం. అసలు హాలిడేస్ అంటూ లేకుండా వుంటే ఎంత బాగుండు?-

'గుండో... క్రిఫో! నేను మాత్రం నిత్య పెళ్లికొడుకునే!...'

'వుద్యోగానికి వెళ్లే పనేలేదా?-'

పకపకానవ్వి 'ఉద్యోగమా?... నేనా?... వెళ్లటమా?.. మైడియర్ ఇన్నోసెంట్ డార్లింగ్ - నేను అరడజను కంపెనీలకు ఎం.డి.ని ! - అన్నీ సొంత కంపెనీలే! - నా ఇష్టం ! ... వెడితే వెడతాను... లేకపోతే నన్నడిగేదెవరు?-' కోరమీసాన్ని మెలేశాడు.

'నేను మీతో వేగలేను గానీ... డైవర్సిచ్చేయండి!. మీకు లేడీ పి.ఏ.టు గాని సెక్రటరీలు గానీ ఎవరైనా వుంటే మీకు నచ్చిన దాని మెళ్లో తాలి కట్టేయండి...'

'ఏంటీ? నిజంగానే...? - అయినా నీవంటి భువనైక సుందరి నాకింత వరకూ తారసపడ్లేదు. అందరూ అప్పలమ్మలే!-

'తమాషా మాటలకేం గానీ... మనం డాడీమమ్మీలం ఎప్పుడవుతాం' భర్త వొడిలో పడుకున్న లాలస తలెత్తి బర్త ముఖంలోకి ఆశగ చూస్తూ అడిగింది.

'ఏం? తొందరగా వుంఅ?- తల్లి కావాలనే కోరికగా వుందా?-

'ప్రతి స్త్రీ కోరుకునే వరం ఇదే! నా విషయంలో కొత్తే కాదు...'

'మరో ఏడాది వెయిట్ చెయ్. ఆ తర్వాత నీవు కోరుకున్నంత మందిని.... అంటే కౌరవ సంతానానికి తల్లిని చేస్తాను...'

'మీ సహచర్యంలో నాకే కోరాకా లేదండి! అన్నీ అనుభవిస్తున్నాం! సుఖపడుతున్నాం! ఇద్దరం ఒక్కటై బతుకుతున్నాం! - వృత్యువులో సైతం మనం ఒక్కటి కావాలి...'

'అవే మాటలు లాలసా...' తలనిమిరాడు.

'అవునండీ! నాలో ఏ కోరికా లేదు... ఒక్క తల్లిని కావాలనే ఆశ తప్ప!...' ఎదపై వాలిపోయింది.

'నా నవరసాల లాలసా! పిల్లలను కనే వయసు ముందు ముందు చాలావుంది. పిల్లలు పుట్టుకొస్తే ప్రమపాయసాన్ని జుర్రుకునే ఛాన్స్ మిస్సవుతయ్!'

'యూ సిల్లీ...' బుగ్గగిల్లింది.

'అవును నా బంగిన పల్లి మామిడిపండూ! బిలీవ్ మీ ! ' బి కౌగిట్లో వూపిరి సలపనీయకుండా బంధించాడు లాలసను!

X X X

'ఏంటి డియర్.. పిలిచావా...' దేవకన్యలా సడన్గ ప్రత్యక్షమై ప్రశ్నించింది లాలస.

'వచ్చావా...'

'ఆ... వచ్చి చచ్చాను....'

'అంత కోపం... విసుగు దేనికోయ్? ఎవరిమీద?- నేనేమో ఇక్కడ హాల్లో వున్న సోఫాలో న్యూస్ పేపరు చదివిందే చదువుతూ గంటసేపటి నుండి మోర్ కొట్టి విసుగ్గావుంది - నువ్వేమో వేయి యోజనాల దూరంలో... అంటే ఐమీన్ నీ బెడ్‌రూమ్‌లో... మనిద్దరి మధ్య దూరం రానురాను పెరుగుతున్నదని నా భావన!- ఈ బాధ భరించలేకుండా వున్నాననుకో...' నిస్సారంగ వున్నయ్ మన్మధరావ్ హృదయాంతరాళంలోంచి వెలువడిన ఆ మంటలు.

'ఏంటీ? వెటకారమా? -'

'కాదు డియర్... కడుపులో మండుతున్న సూరే కారం...''

'అందుకే నీ మాటలు భగ్గుమంటున్నయ్... కాస్త కొత్త పద ప్రయోగాలు చేస్తే బావుంటుందేమో?...'

'అద్సరే... నువ్ కాస్త వెనక్కు తిరుగు...'

'ఎందుకు మల్లె చెండు జడలో తురుముతారా?•'

'కాదు నీ చెవిలో పూలు పెడదామని...'

'అదేదో త్వరగా కానీండి...'

'ఏంటీ?- డబుల్ మీనింగ్ డైలాగులా?-'

'లాగు లేదు చొక్కాలేదు. సరసానికైనా వేళ పాళా వుంటేనే హేపీసు! లేకుంటే బోర్స్! వాట్ డు యు సేసు!'కనుబొమలెగరేస్తూ కళ్ళు పెద్దవి చేసి మాట్లాడింది లాలస.

'అట్లాగేం అయితే పనిచెప్తానుండు' తాచు పాము లాంటి లాలస వాలుజడ గుంజటంతో వచ్చి మన్మధరావ్ ఒళ్ళో వాలింది.

'లక్కంటే నాదే చూశావా...' ఓ కిస్సిచ్చాడు.

'లవ్‌సీను మార్చి....పాయింటుకు రండి మహాశయా...' ముద్దులు కుడస్తూ అంది లాలస.

జడ పుచ్చుకులాగే భర్త మోటు సరసం భరించలేక చెప్పా పెట్టకుండా సెలూన్‌కు వెళ్ళి బాబ్డ్ హెయిర్ చేయించుకొచ్చింది మరునాడు.

అదిచూచిన మన్మధరావ్‌కి నవ్వొచ్చింది. పకపకానవ్వుతూ 'ఈ గెటప్‌లో ముద్దొస్తున్నావ్ లాలూ.... నీకీ అయిడియా అసలు ఎలావచ్చింది.' అడిగేడు మన్మధరావ్.

'నాది ఐడియా మోబైల్ కదా...' నవ్వుతో శృతి కలిపింది.

'నేన్నీకు తల దువ్వి వాలుజడ వేసి మల్లె చెండు తల్లో తురుముదామనుకుంటున్న కోరిక తీరేలోపే నువ్ హెయిర్ స్టైల్ మార్చేస్తివి! నా కోరిక తీరే మార్గమేదా డియర్?-' డీలాపడిన వాడిలా మాట్లాడాడు.

'ఓపన్చెయ్యండి మనింట్లో పనిమనిషి వుంది కదా... దానికింకా పెళ్లి కాలేదు. మీరంటే పడి చస్తోంది. లవ్వో ఏమో?... దానికి తలదువ్వి జడవేసి పూలు తల్లో తురిమి మీ ముచ్చట తీర్చుకోండి!... ఎలావుంది నా ఐడియా?-' ఫెళఫెళమని ఆకాశం వురిమినట్టు అంది నవ్వుతూ...'

•

'అంటే... పనిపల్లతో పర్మినెంట్‌గ స్థిరపడిపోదామనా?-' గుడ్లురుమింది.

'రామరామ! నాకలాంటి వుద్దేశం లేదు డియర్...'

'మీ మాటల్లో అదే భావం కొట్టొచ్చినట్టు అవుపిస్తోంది...' బుంగమూతి పెట్టింది.

'ఒట్టు! నన్ను తిట్టు కొట్టు... తప్పుడు పన్లు చేస్తే వీధిలోకి గెంటెయ్!. అంతేగాని అనుమానించి అవమానించకు లాలూ!- పరాయి స్త్రీ గురించి పొరపాటున కూడా తప్పుగా ఆలోచించను. నివ్విలా మాట్లాడటం బాడ్... వెరీ బాడ్... తమాషాకైనా ఆ విధంగ మాట్లాడటం నేను సహించలేను...'

'సారీ సారీ... పొరపాటైంది... టేకిటీజీ!... అవునూ... మనం ఈవెనింగ్ ఎగ్జిబిషన్ వెళ్దామన్నారు. మర్చిపోయారా?-' టాపిక్ డైవర్ట్ చెయబోయింది లాలస.

'ఓ యస్. నే రెడీ...' లేచాడు.

సూర్యాస్తమయ సమయంలో భార్యాభర్తలిద్దరూ బెంజి కార్లో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకున్నారు.

కార్ పార్క్ చేసొచ్చి కౌంటర్లో రెండు టికెట్లు మన్మథరావ్ తేవటంతో ఇద్దరూ గ్రౌండ్‌లోకి ఎంటరైనారు.

'ముందు రైట్‌సైడ్‌కి వెళ్దాం... అట్నుంచి లెఫ్ట్‌కెళ్దాం...' అన్నాడు.

'ఏంటి స్పెషాలిటీ?-' అడిగింది

అదిగో... అక్కడ... హాట్ మిచ్చి బజ్జీ దొరుకుతుంది. చెరిరెండూ కొరికేసి... నోరు మండితే... ఆ పక్కనే వున్న పార్లర్లో రెంఉడ ఐస్‌క్రీమ్స్ లాగించి వింతలు విశేషాలు చూస్తూ అదిగో అక్కడికి చేరుకుని... కన్పించే ఆ జయంట్ వీల్ ఎంచక్కా ఎంజాయ్ చేద్దాం...' బ్రీఫ్ చేసి ఒకరి చేతులు మరొకరు పట్టుకుని వూపుకుంటూ ముందుకు సాగారు.

'చూశావా!... నువ్వు నా ప్కన కలహంసలా నడుస్తుంటే మిస్ వరల్డ్ బ్యూటీ అనుకుని అంతానీవైపే ఎలా చూస్తున్నారో అబ్జర్వ్ చేస్తున్నావా?-'

'రియల్లీ...' తల పక్కకు తిప్పి భర్త ముఖంలోకి తమాషాగా చూసింది.

'అవునోయ్, స్లీవ్‌లెస్ జాకెట్టు... బాబ్డ్ హెయిర్ స్టయిల్... నాభి కన్పించే విధంగ కట్టుకున్న చీర... హైహీల్సు... చంకన షార్ట్ వేనిటీ బ్యాగు... ఇవన్నీ నీ అందాన్ని పదింతలు చేస్తున్నయ్ కనుకే అందరి మగాళ్ల కళ్ళూ నీ చుట్టూ పరిభ్రమిస్తున్నాయ్. యువార్ సింప్లీ సుపర్బ్ డియర్...! అని కామెంట్ చేయకుండా వుండలేకపోయాడు

మన్మథరావ్.

'డోన్ట్ బి సిల్లీ...'

'రియల్లీ డియర్!... నా అంత లక్కీఫెలో ఈ భువిలో మరొకరుండరు అన్పిస్తోంది. వాట్ డు యూసే...' నడుము చుట్టూ చేతులేసి దగ్గరకు లాక్కోబోయాడు.

'ఇది పబ్లిక్ ప్లేస్ మహాశయా... ఎమోషన్ కాకండి...'

'సోవాట్?- మనం లీగల్లీ వెడెడ్ వైఫ్ అండ్ మజ్బెండని ఎవరు కాదంటారు? చూసేవాళ్లని కుళ్లుకోనీ...'

కబుర్లాడుతూ జోకులేసుకుంటూ ఎగ్జిబిషన్ అంతా కలియ తిరిగారు.

'మరో రెండేళ్లలో ప్రళయం రాబోతోందిట తెలుసా నీకీ న్యూస్? ప్రపంచంలోని శాస్త్రవేత్తలంతా ఇది సంభవమాని? తలలు బద్దలుకొట్టుకుంటున్నారట...'

'అప్పుడు మనమేమౌతాం?-' లాలస గుండె ఝుల్లుమంది.

'ఆఫ్టాల్ ఒక్క మనమేమిటి?... భూగోళం యావత్తు తల్లకిందులౌతుంది. సకల జీవరాసి నశిస్తుంది. సప్తసముద్రాలు పొంగి భోగోళాన్ని ముంచెత్తుతయ్. ఆ భయానక భీభత్స సన్నివేశాన్ని మాటల్లో వర్ణించలేం డియర్...'

'అమ్మో!... మరలా మాట్లాడకండి నాకు భయమేస్తోంది. నాకింకా చాలా కాలం బతకాలని వుంది. మనం అప్పుడే భయంకరమైన మృత్యువాత పడకూడదు... మనకు పిల్లలు పుట్టాలి!... వాళ్లను పెంచి పెద్ద చేయాలి!. పిల్లలు మనకంటే గొప్పవాళ్లు కావాలి!- నాకు భవిష్యత్ పట్ల చాలా కలలున్నయ్ డియర్...'

లాలస బెదిరిపోయిందని గ్రహించి ఆమెను అక్కున చేర్చుకుని ధైర్యం చెప్పాడు మన్మదరావ్.

'పద... ఆ జయంట్‌వీల్ ఎక్కుదాం! - '

'అమ్మో! అదెక్కాలంటేనే భయం! నా చిన్నతనంలో ఒకసారి డాడీ నేను ఎక్కేము. అప్పుడు నా కళ్లు తిరిగినయ్. భయంతో వణికిపోయాను. ఆ రాత్రి నాకు హై ఫీవర్. వారం రోజులు బెడ్‌లోనే వుండిపోయాను తెల్సా?- అప్పట్నించీ నాకు జయంట్ వీల్ ఎక్కాలంటేనే బెదురు...' చెప్తున్న లాలస పెదాలు వణికాయి.

'సర్లే! - వద్దులే... అవిగో అక్కడేదో కొత్త రకం ఐటెమ్స్ వున్న స్టాల్స్ కన్పిస్తున్నాయ్! అటు వెడదాం! నడు...'

లాలస మెంటల్‌గ బాగా డిస్టర్బ్ అయినట్టు గ్రహించాడు మన్మథరావ్ ! రానున్న

ప్రళయం గురించి ప్రస్తావించకుండా వుంటే బావుండేదన్పించింది.

ఎగ్జిబిషన్ చూడటం పూర్తిచేసుకుని ఇద్దరూ బైటికొచ్చి కారెక్కే సరికి రాత్రి తొమ్మిది దాటింది.

ట్రాఫిక్ సిగ్నల్స్ దాటుకుంటూ కారు ముందుకు దూసుకుపోతోంది.

'ఎందుకంత స్పీడ్? స్పీడ్ తగ్గించి డ్రైవ్ చేయరాదూ?-'

'ఎద్దుల బండిలా తోలలేను లాలూ?... ఖరీదైన కారుని ఖరీదైన లెవెల్లోనే డ్రైవ్ చేయాలి! టైమ్ బాగా స్పెండ్‌చేశాం కదూ?...' తలపక్కకు తిప్పి అడిగేడు.

'తమరి దృష్టి రోడ్డు మీద నిలపండి సార్. పైగా డ్రైవ్ చేస్తున్నప్పుడు పాటల హమ్మింగు... నోటితో విజల్‌లింగు అవసరమా?... హుషారు తగ్గించుకుని... డ్రైవింగ్ పై దృష్టిపెట్టండి!'

'ఏంటీ స్పీడ్ డ్రైవింగ్ నీకు ఈరోజెందుకో నచ్చినట్టులేదు... ఫియరా?'

'అవును ఎక్కడ ఏక్సిడెంట్ అవుతోంది కంగారుగా వుంది!... ఆ మహాప్రళయం గురించి చెప్పి నన్ను హడలగొట్టారు... నా మూడంతా డిస్టర్బ్ అయింది...'

'డోన్ట్ వర్రీ డియర్... ఏది ఎట్లా జరగాలని రాసిపెట్టి వుంటే అట్లా జరుగుతుంది! మన చేతుల్లో ఏంలేదు. మనిద్దరం భార్యాభర్తలం కావాలని ఆదేవుడు రాసిపెట్టాడు అయినాం! శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదనే సామెత వుండనే వుంది....' మాట్లాడుతూనే ఓవర్‌స్పీడ్‌లో వస్తున్న ఎదురు వెహికిల్‌ను తప్పిఇంచాలని సడెన్‌గ టర్నింగ్ తీసుకోవటంతో వెహికిల్‌లో వున్న లాలస కుదుపుకు గురైంది.

'సిటీలో డ్రైవింగ్ అంటే ఇలాగే వుంటుంది. ఎవడూ రూల్సు పాటించడు. ఎవరు ఎప్పుడు ఎటునుంచి వచ్చి డాషిస్తాడో వూహించలేం?- నాకిదంతా అలవాటైంది. భయపడాల్సిందేమీ లేదు. చూడూ అందరికీ చావు రాసిపెట్టి వుంటాడా దేవుడు. అయితే ఎప్పుడు... ఎక్కడ... ఏ రూపంలో మృత్యువాత పడతామో... నార్మల్ డెత్తా? యాక్సిడెంట్ వలన మరణమా? ఓల్డేజ్ వల్లనా... అనారోగ్యం మూలానా.. అనేది మనకు తెలీనంత గోప్యంగ ఐమన్ కాన్ఫిడెన్షియల్‌గ దాచి వుంచుతాడు భగవంతుడు!...'

'కాస్సేపు మాట్లాడకుండా డ్రైవ్ చేద్దురూ...'

'చేస్తున్నాన్లే!- కాకపోతే ఒక్కటే నేను దేవుడిని కోరేది, వివాహబంధంతో మగ ఆడ ఒకటవుతారు! ఆ ఇద్దరిలో ఎవరు ముదు మృత్యువాత పడకూడదు. చావు సైతం విడదీయలేని బంధమవాలి!. అంటే... బతికినా చచ్చినా... ఇద్దరికీ ఒకేసారి

సంభవించాలి!- భర్త లేని భార్య జీవితం వ్యర్థం!- ఇద్దరూ ఒకటైన తర్వాత ఒకసారే చచ్చిపోవాలనే ఆర్డినెన్స్ ఆ దేవుడు పాస్ చేయాలి!. దానిని అమలు అయ్యేలా చేయాలి!... అప్పుడే అమరత్వం ఇద్దరికీ సిద్ధిస్తుంది. ఒకరికోసం మరొకరి ఏడుపులు పెడబొబ్బలుండవ్!- ఏమంటావ్?-'

'మన అసందర్భపు మాటలతో నా తల పగిలిపోతోంది కాస్సేపు మాట్లాడకండి...'

'అవును డియర్ ఇద్దరం అలిసిపోయాం!- మనిద్దరం రెస్టారెంట్లో భోజనం చేసి హాయిగా ఇంటికెళ్లి పడుకుందాం... నవ్వవోయ్...నవ్వు!... నవ్వు ఆరోగ్యాన్నిస్తుంది. రిలాక్స్డ్‌గా వుండగలుగుతాం... సీరియస్‌గా వుంటే అన్నీ అనర్థాలే...'

'మాట్లాడకుండా డ్రైవ్ చేయండి మహాశయా... మీకు పుణ్యముంటుంది. నన్ను విసిగించద్దు...'

'అటులనే దేవీ...'

మన్మధరావ్ వాక్యం పూర్తి అయ్యేలోపే ఓవర్ స్పీడ్‌లో వస్తున్న బెంజ్ కారును ఢీకొన్నది.

ఊహించని పరిణామానికి కారు తనాతునకలైంది. రెండు నిండు ప్రాణాలు నేలకొరిగాయి.

'నే చెప్పింది అక్షరాలా నిజం డియర్! మనిద్దరికీ ఆ దేవుడు చావు ఒకేసారి రాసిపెట్టాడు. మనం ఎంతో అదృష్టవంతులం! ఒకరి గురించి మరొకరికి విచారంగాని మనోవ్యధగానీ లేకుండా జరిగింది చూశావా!?! - వుయార్ హేపీ!... వుయ్ బోత్ ఆర్ లక్కీ! వుయార్ మేడ్ ఫర్ ఈచదర్...' మృత్యువొడిలోకి జారిపోతున్న క్షణాల్లో మన్మధరావ్ మనసు మూలుగు భార్యకి విన్పించలేదు.

'మనది విడదీయలేని బంధమైంది డియర్... ఒకేసారి ప్రాణాలు విడుస్తున్న అదృష్టవంతులం!...' చివరిశ్వాస విడుస్తూ గొణుగుతూ కళ్లు మూసింది లాలస!

భార్యాభర్త లిరువురికీ ఒకేసారి మరణం సంభవించటం ఎంత అదృష్టం? కోరుకుంటే వచ్చేదికాదు ! కేవలం దైవఘటన!!

--- సమాప్తం ---